పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి • రాప్తాడు

8న రోటరీ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మవరం, న్యూస్‌టుడే : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న పట్టణంలోని ప్రముఖ్యులు ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆయేసుసింహ, నాగాభవాణి, కోశాధికారి సురేష్ గుప్తా తెలిపారు. సోమవారం పట్టణంలోని సాయిస్థితి మండలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని రోటరీక్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు వెంకటేశులు, నరేంద్రరెడ్డి, చలం, రామకృష్ణ పాల్గొన్నారు.

పునఃమూల్యాంకనానికి అవకాశం

బుక్కపట్నం: డైట్ మొదటి సంవత్సరం పరీక్షల ఎన్నర్‌బల్ కవర్‌ను నేరుగా టీచింగ్ ప్రావీణ్య, ఆడిపరీక్షలు గత 30వ తేదీన విడుదలయ్యాయని వాటిలో పునః మూల్యాంకనానికి (రీకౌంటింగ్) విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని డైట్ ప్రిన్సిపల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పునః మూల్యాంకనానికి దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు దరఖాస్తుతోపాటు చలానా, జిరాక్సు మెమో, సొంత చిరునామాతో డీడీల ద్వారా చెల్లించవలసివస్తుందని సూచించారు. రీకౌంటింగ్ చేయదలచినవారే విద్యార్థులు రూ.500 చలానా రూపంలో ఏపీ సీఎఫ్ఎస్ సిస్టమ్ ద్వారా చెల్లించాలని సూచించారు.

వైకల్యం చిన్నబోయింది..

• రీడర్లో రాణిస్తున్న విభిన్న ప్రతిభావంతులు • నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

సామాన్య విద్యార్థులతో సమానంగా...

పుట్టపర్తిలోని ఎనుమూరుపల్లి ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దివ్యాంగి ప్రీతమ్ కంటి సమస్యతో పుట్టుకతోనే అంధురాలు. అతని తల్లిదండ్రులు ఎల్‌కోటేటి, రాజేశ్వరి టోల్ ప్లేజీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఐదేండ్లుగా ఉన్న తమ కుమారుడిని చూసి వారు బంగారమే అనుకున్నారు. సామాన్య పిల్లలాగే తమ కుమారుడిని చదివించాలని, ఆటపాటల్లో ముందుండాలని తల్లిదండ్రులు బాగానే ఎనుములపల్లిలో ఉన్న ప్రత్యేక దివ్యాంగుల పాఠశాలలో చేర్రించారు. ఈ దివ్యాంగి ఉపాధ్యాయుల సహకారంతో చిన్నతనంలోనే ఆటపాటల్లోనూ ముందుండటమే కాకుండా 2023వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్(ఎస్ఓఐ) 200 మీటర్ల పరుగుపందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ, రెండో స్థానంలో నిలవడం ఉపాధ్యాయుల సహకారంతో క్రీడా సాధన చేస్తున్నారు.

క్రీడల్లో ముందంజ



కూలి పని చేసూ జీవనం సాగిస్తున్న పుట్టపర్తికి చెందిన హేమంత్, రామాంజనేయులకు బధిర మాంధ్యంగల కుమార్తె పుట్టినందు నిరాశ చెందలేదు. ఆమ్మాయి అయినా ఆడ్రుడమయిగా చూసుకుంటూ తమ కుమార్తె పట్టుపని ఎనుమూరుపల్లి ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలకు పంపారు. ప్రస్తుతం ఆ బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. 2023వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్(ఎస్ఓఐ) పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచి ప్రశంసాపత్రం, పతకం అందుకుంది. పట్టపరి ఆటల్లో రాణిస్తుండటంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బధిరుడైనప్పటికీ..



పుట్టపర్తికి చెందిన బధిర విద్యార్థి నేతాజీ ఎనుమలపల్లి ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తల్లి దండ్రులు లక్ష్మీదేవి, నాగేంద్ర. తమకు ఉన్న 5 ఎకరాల పొలంలో వ్యవసాయం చేసు కుంటూ ఆ దంపతులు జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు బధిరుడైనప్పటికీ పాఠశాలలో చేర్రించి చదివిస్తున్నారు. చదువుతో పాటు క్రీడలపై ఆ విద్యార్థి ఆసక్తి పెంచుకోవడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. క్రీడల సాధనకు సహకారం అందించారు. 2023వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్(ఎస్ఓఐ) నేతాజీ లాంగ్ జంప్‌లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సాధన చేస్తున్నాడు.

నాన్నే.. అన్నీ

నల్లమాడకు చెందిన ఆటో డ్రైవర్ చెన్నకృష్ణ కుమారుడు హేమంత్‌కుమార్ మానసిక దివ్యాంగుడు. తీంతో తల్లి పనికి వెళ్లిపోయింది తీంతో నాన్నే అమ్మై అన్ని పనులు చేస్తూ పెంచుతున్నాడు పాఠశాలకు పంపుతున్నాడు. నల్లమాడ ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో ఏడో తరగతి చదివే హేమంత్‌కుమార్ 2023వ అనంతపురంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్‌లో (ఎస్ఓఐ) పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో మూడో బహుమతి గెలుపొందాడు. కుమారుడు దివ్యాంగుడైనప్పటికీ పాఠశాల స్థాయిలో జరిగే పోటీల్లో రాణించి పలు బహుమతులు పొందిన దంపై చెన్నకృష్ణకు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. ఆటో నడుపుతూ.. కొడుకుకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుమారుడే తనకు ప్రపంచం అని చెన్నకృష్ణ పేర్కొన్నారు.

పాఠశాలలో ముళ్లపొదల తొలగింపు

పాఠశాల పైభాగంలో యుద్ధప్రతిభ పనులు చేయిస్తున్న హెచ్ఎం

కదిరి, న్యూస్‌టుడే : కదిరి బుడాలగట్టు ఉన్నత పాఠశాల ఆవరణలోని ముళ్ల పొదలను సోమవారం తొలగించి శుభ్రం చేశారు. గత నెల 28న తేదీన 'ఈనాడు' లో 'పాఠశాల ప్రాంగణం... చిమ్మచీకట్లా సంరంధ' శీర్షిక ప్రచురితమైన వార్త కథనానికి ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ రాజు స్పందించారు. యుద్ధం ఏర్పాటు చేసి ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. దీంతో పైభాగం ఆహ్లాదకరంగా తయారైంది. అట్ట స్థలంలో భయం లేకుండా సంరంధాకి సదుపాయం కలగడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్పందనకు కదంపం

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రావీణ్యతాభివృద్ధి సంస్థ సీడ్ యాడ్ సంయుక్తంగా సీసీటీవీ ఆపరేషన్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్య హామీన్, జిల్లా ప్రావీణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్, ఇంటర్ డిప్లమోలు, డిగ్రీ పాస్ లేదా పెయిల్, ఆపైన చదువులు చదివిన వారు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులన్నారు. ఆసక్తి గల యువతీ, యువకులు తమ ఆధార్ లింక్ అయిన మొబైల్ నంబరు కలిగి ఉండాలన్నారు. కోర్సు వ్యవధి 3 నెలలు ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు జిల్లా స్థాయిని తెలిపారు. ఆసక్తి గలవారు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ దరవాణి నం. 79815 41964కు సంప్రదించాలని సూచించారు.

కంప్యూటర్ వాడకంపై అవగాహన అవసరం

కదిరి పట్టణం : కుప్పుస్వామి నినదోనాంపై ప్రతి విద్యార్థి ఆసక్తిని పెంచుకోవాలని హరీశ్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ సూచించారు. ప్రముఖ కుప్పుస్వామి ఆధ్యాత్మిక, జాతీయ కాలమ్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆ పాఠశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్లైనుగాడ్జేగాం కుప్పుస్వామి కార్డ్ వాడకం తప్పనిసరని, మంచి ఉద్యోగం సాధించాలంటే విద్యార్థి దశలోనే నైపుణ్యాలు సాధించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కాలుష్య నివారణ చర్యలకు గురించి తెలియజేశారు. కుప్పుస్వామి, కాలుష్య నివారణ అంశాలపై విద్యార్థులు రూపొందించిన పరకరాలు, చేసిన చిత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైనిక సంక్షేమ నిధికి చేయూత అందించాలి

పుట్టపర్తి : సైనిక సంక్షేమ నిధికి చేయూత అందించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రచురించుకుని రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆమరులైన వీరజవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునేందుకు ఉదారంగా ప్రజలు విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, డీఆర్‌ఓ విజయసారథి, ఆర్‌డీఓ సువర్ణ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ సీనియర్ సహాయకులు గిరీశ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్ తగదు'

కొత్తచెరువు: మడకశిర మండలం ఆమందలగొంది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం తగదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయంధరాడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థిని కిరాతకంగా హత్య చేయడాన్ని నాయకులు ఖండించారు. అయితే విరామ సమయంలో ఎటువంటి ప్రకటన లేకుండా విద్యార్థి తన మేనమామ వెంట వెళితే ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం తగదన్నారు. పీతాంబర ప్రసూనకు బదిలీ పోస్టింగ్ తప్పనిసరిగా ఇవ్వాలని పోస్టింగ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పోటీల్లో ఉత్సాహం.. చిత్రాలతో సందేశం

కదిరి మండలం ఎరుకల వాండ్రపల్లి సమీపంలోని హరిత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు' నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందేశాత్మక చిత్రాలు గీశారు. 'వాతావరణ కాలుష్యం - పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై జరిపిన చిత్రలేఖనం పోటీలో 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తమలోని ప్రావీణ్యాలను పదునుపెట్టేలా చక్కటి సందేశాత్మక చిత్రాలను గీసిన ముగ్గురిని విజేతలకు ప్రకటించారు. పదో తరగతి శిరీష ప్రథమ, తొమ్మిదో తరగతి ఓంసాయి ద్వితీయ, తొమ్మిదో తరగతి హర్షిత తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డ్రాయింగ్ టీచర్ ప్రియాంక, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

- న్యూస్‌టుడే, కదిరి పట్టణం

బిల్లుల భారం తగ్గించాలని నిరసన

విద్యుత్ డీఈఈతో వినతిని అందజేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

కదిరి, న్యూస్‌టుడే : పేదలపై మోపిన విద్యుత్తు బిల్లుల భారాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కదిరి లోని విద్యుత్తు శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి లియాఖత్ మాట్లాడుతూ ట్రూఆప్ ఛార్జీలు, స్టార్ట్ మీటర్ ఏర్పాటు పేదలకు భారమవుతాయన్నారు. ట్రూఅప్ ఛార్జీలు ఉపసంహరించాలని, స్టార్ట్‌మీటర్ల ఏర్పాటు బట్టి విద్యుత్తు బిల్లు వసూళ్లు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు డీఈఈతో మాట్లాడి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో శోభన్, శాంతి, హరిత, అనూష, మదునాయక్, ఎం.ఎస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

అలంకరణలో శివుడు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ముదిగుబ్బలోని శ్రీమారేశ్వర గణేశ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడు ఆహారా పాశుపత భస్మసంహార రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్న స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ పూరోహితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తపాలా ఖాతా.. సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

- ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే: తపాలా ఖాతాలు పేరుతో ఇచ్చిన ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. తపాలా ఖాతాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధం లేదని, ప్రజలు ఎవరు నమ్మొద్దని సోమవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి ఆదేశాలు లేవన్నారు.

కనకదాస జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత, మహిళలు

కనకదాస జీవితం ఆదర్శం

భక్త కనకదాస జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సోమవారం రామగిరి మండలం వెంకటాపురంలో స్థానిక కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాస జయంతి ఉత్సవాలు మనుగు నిర్వహించారు. పరిటాల సునీత మహిళలతో కలసి కనకదాసుడి బోనాలు సమర్పించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆనంతరం కురుబుల పండుగే చేశారు. ఆ తర్వాత గాదికుప్పలు గ్రామంలో రిజిస్ట్రేషన్ సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో తెడేపా మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరంధామయాదవ్, మాజీ సర్పంచి సురేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

దీపక్కాటే తహసీల్దారు అంపయ్యను సన్మానిస్తున్న ఆర్‌డీఓ మహేశ్

ధర్మవరం, న్యూస్‌టుడే : ధర్మవరం ఆర్‌డీఓ కార్యాలయంలో రిస్కాట్టే తహసీల్దారుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అంపయ్యను సోమవారం ఆ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌డీఓ మహేష్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సన్మానించారు. విధి నిర్వహణలో అంపయ్య అందిన మన్ననలు పొందారని ఆర్‌డీఓ పేర్కొన్నారు. శాలువా పూలమాలలతో ఆయన్ను సన్మానించి వీడ్కోలు పలికారు.

మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత

బత్తలపల్లి, న్యూస్‌టుడే : చిత్రావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను బత్తలపల్లి పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను బత్తలపల్లి మండలం గుమ్మకుంటకు జారీయ రహదారిపై పోలీసులు పట్టుకుని సర్కిల్ కార్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ సోమశేఖర్ తెలిపారు.

వర్షంతో వరి రైతుల పాట్లు



చెన్నేకొత్తపల్లి: యర్రంపల్లి సమీపంలో నేలమట్టమైన వరిపంట

ధర్మవరం, న్యూస్‌టుడే : పెయింజల్ తుఫాను ప్రభావంతో సోమవారం ధర్మవరం రెవిన్యూ డివిజన్‌పరిధిలో వర్షం పడింది. వరి పంట నూర్చిదులు చేస్తున్న తరుణంలో వర్షం పడటంతో రైతులు అందోళన చెందుతున్నారు. ఇప్పటికే వరి పంట నూర్చిదులు చేసిన రైతులు ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టలు కప్పారు. ధర్మవరం మండలంలోనూ కలాల్లో ధాన్యంపై పట్టలు కప్పి వర్షం నుంచి రక్షించుకుంటున్నారు.

చెన్నేకొత్తపల్లి: తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా పూల పంటలకు భీతి నష్టం వాటిల్లింది. రెండోజాబులుగా ఆకాశం మబ్బులు కమ్ముకుంటే. సోమవారం మోస్తరు వర్షం కురిసింది. దాంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా టమాటా, వరి పంటలు దెబ్బతిన్నాయి. గోకేపల్లి, యర్రంపల్లి గ్రామాల్లో వరి పంట పాక్షికంగా నేలవాలింది.

ధర్మవరంలోపట్టలతో వర్షం రాకుండా తరలుకుంటా ఖాలా.

ఎం.అగ్రహారం ఆరోగ్య కేంద్రానికి గుర్తింపు

అగ్రహారంలో వైద్య సిబ్బందితో వైద్యులు

తాడిమర్రి, న్యూస్‌టుడే : మండలంలోని ఎం.అగ్రహారం ఆయూష్మాన్ ఆరోగ్య మందిర్‌కు ఎన్‌ఏబీహెచ్ (నేషనల్ హెల్త్ మిషన్) సంస్థ ఎన్‌కాస్ సర్టిఫికెట్ (జారీయ నాణ్యత పరీక్ష ప్రమాణాలు)కు ఎంపిక చేసింది. సోమవారం దేశవ్యాప్తంగా ఈ సర్టిఫికెట్లు జారీచేస్తు ఎన్‌హెచ్‌ఎం బృందం విడుదల చేసింది. ఆ జాబితాలో ఎం.అగ్రహారం ఆయూష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు హరిత, గోవర్ధన్‌నాయుడు, హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్, ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఏఎన్‌ఎం లక్ష్మీకాంతమ్మ, హెల్త్ సూపర్ వైజర్ రాంకుమార్ ఆనందం వ్యక్తం చేశారు. వారికి డిప్యూటీ డీఎంహెచ్ సెక్రెటరీ సాయిబాబా, వలసవురు వైద్య సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తుండటంతో ఈ గుర్తింపు లభించిందన్నారు.

వివాహిత అదృశ్యం.. కేసు నమోదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే : కదిరి ఆమీన్‌నగర్‌కు చెందిన వివాహిత ఆయిలి అదృశ్యమైంది. ఆమె భర్త బాలాజీప్రసాద్ పోలీసులకు తెలిపిన మేరకు వివరాలు. కొద్ది రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతుండటంతో మనస్తాపం చెంది ఈమె గత నెల 28న బద్దరు పిల్లలతో కదిరి రైల్వేస్టేషన్‌కు వెళ్లింది. పిల్లలను ఇంటికి పంపిన ఈమె గుంతకల్లు వెళ్లే రైలు ఎక్కినట్లు పిల్లలు తెలిపినట్లు బాలాజీ ప్రసాద్ తెలిపారు. బంధువుల ఇళ్లలో ఈమె కోసం ఆరా తీశారు. ఆచూకీ తెలియకపోవడంతో సోమవారం పిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

తనకల్లు మండలంలో యువతి..

తనకల్లు, న్యూస్‌టుడే : మండలానికి చెందిన యువతి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ గోపి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి యువతి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు గ్రామంలో, బంధువుల ఇళ్లలో ఆరా తీశారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

కోర్టు ఎత్తుకెళ్లారని అడిగినందుకు దాడి

కనగానపల్లి, న్యూస్‌టుడే: కోళ్లను ఎత్తుకెళ్లారని అడిగినందుకు దాడి చేసి ఇద్దరిని గాయపర్చిన ఘటన సోమవారం మండలంలోని తూంచెర్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు. తూంచెర్లకు చెందిన వైకాపా సానుభూతిపరుడు బాబావలి, బసీర్ ఐండి వద్ద కోళ్లను పెంచుకుంటున్నాడు. పది రోజుల కిందట వీరి కోళ్లను ఆదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు మునీంభాష, రాజయ్య, రామన్న అపహరించారు. ఈ విషయంపై బాబావలి, బసీర్ మందలించడంతో మనసులో పెట్టుకున్న మునీంభాష, రాజయ్య, రామన్నతోపాటు మరో పది మంది కలిసి కర్రలతో దాడి చేసి ఇద్దరిని గాయపర్చారు. గాయపడిన వారిని వైద్యం నిమిత్తం ప్రముఖ్య వైద్యశాలకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు పోలీసు స్టేషనులో పిర్యాదు చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ధర్మవరం పట్టణం : గత 16 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న 104 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు జేపీ రమణ డిమాండు చేశారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సృందించి 104 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిద్దారి, నాయకులు అయూబ్‌ఖాన్, జంగమన్న తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాలకు రూ.1.18 కోట్లు మంజూరు

ధర్మవరం, న్యూస్‌టుడే : ధర్మవరం నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి రూ. 1.18 కోట్లు మంజూరైందని రాష్ట్ర ఇరిగేషన్ గృణాల మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం తెలిపారు. నియోజకవర్గంలోని ఆదిమర్రి ప్రభుత్వ బాలుర వసతిగృహం, ధర్మవరం బాలుర, బాలికల వసతిగృహాలతో పాటు సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాల భవనాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయులు స్పాన్సు దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు.

క్రీడా భారతి పురస్కారానికి అంతర్జాల పరీక్ష

కొత్తచెరువు: జిల్లాలో 12 సంవత్సరాల వయస్సు పైబడిన క్రీడాకారులు క్రీడా జ్ఞాన పరీక్షకు ఈ నెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాధికారి ఆదిరాని ఇదయ బాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా భారతి ఆచార్య పొందడానికి ఆన్‌లైన్ పరీక్ష 8వ తేదీ నిర్వహిస్తారన్నారు. 50 ప్రశ్నలకు 25 నిముషాల్లో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. 8వ తేదీ ఆన్‌లైన్ పరీక్షకు ఇదయం 5 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బాగోన్ సమయం ఉంటుందన్నారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు క్రీడా భారతి వెబ్‌సైట్‌లను సందర్శించాలని ఆయన సూచించారు.

బెదిరిస్తున్నారని మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

తాడేపల్లి, న్యూస్‌టుడే : పులివెందులకు చెందిన షేక్ సాయి అనే వ్యక్తి తన వద్ద రూ. 40 లక్షలు అప్పు తీసుకుని చెల్లించకుండా వైకాపా ఎంపీ అవినాశ్‌రెడ్డి, వైసీపీ మరు అనుచరులు మంటూ బెదిరిస్తున్నారని శ్రీనివాస్‌పురం జిల్లా తూనుపల్లి చెందిన అమ్మాజీ విద్య, జిల్లా శాఖల మంత్రి నారా లోకేశ్‌కు విన్నవించుకున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో సోమవారం జరిగిన ప్రజాదర్బార్‌లో అమ్మాజీ మంత్రికి వినతిపత్రం అందజేశారు.

క్రమాదకరంగా నియంత్రికలు

కదిరి మండలంలోని కాలసముద్రం పంచాయతీలోని చిప్పలమడుగు, చిప్పలమడుగు ఎస్సీ కాలనీల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికలకు చెట్టకొమ్మలు అల్లుకుపోయాయి. గ్రామ సమీపంలోగా ప్రధాన రహదారులో, ఎస్సీ కాలనీ ఆంగన్‌వాడీ కేంద్రం సమీపాన ప్రాంతాల్లో నియంత్రికలు ఇలా ఉండటంతో ప్రమాదాలు జరిగే ఆవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ సమస్యను విద్యుత్తు శాఖ లైన్‌మెన్ కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా చెట్ల తీగలు తొలగిస్తామని, విద్యుత్తు లైన్‌లో నిరంతరం సమలు చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

ఆసుపత్రి మార్గం.. అపరిశుభ్రతకు ద్వారం

కదిరి ఆమీన్‌నగర్‌లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. ఆసుపత్రిలోకి వెళ్లే ప్రధాన మార్గంలో కల్వర్టు దెబ్బతిన దంతో రోడ్డు పై మురుగు పారుతోంది. పరిసరాలు దుర్గంధపరితంగా మారాయి. ఆ ఆరోగ్య కేంద్రం పరిసరాల్లోని ప్రజలు ఇళ్లలోని చెత్తను ఆసుపత్రికి వెళ్లే దారిలో వదిలేస్తుండటంతో రాకపోకలకు రోగులు, సిబ్బంది ఇబ్బంది పడాల్సి వస్తోంది. సమస్యను కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆసుపత్రి వద్ద చెత్తను వేయకుండా చూస్తామన్నారు. రోగులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కదిరి పట్టణం

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వం యొక్క సంస్థ)
జనరల్ అగ్రికల్చరల్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, తపాల్ వర్క్స్, 13-3, జీ.టి.రోడ్డు, బాలి నగర్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507
ఫోన్ : 0877-2655825, ఇ-మెయిల్ మరి: gscctpt@canarabank.com

అవసరం కావలెను

మా బ్యాంక్ పరిధిలో గల క్